RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 శనివారం 27 జులై 2024

Digital Edition

## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



ధరణి సమస్యల పరిష్కారానికి మరింతలోతుగా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సచివాలయంలో ధరణిపై సమీక్ష నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించారు.ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్న సీఎం.. సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలన్నారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ చెప్పారు.

## డాక్టరేట్ అందుకున్న గూగుల్ సీఈవో

మన సాక్షి గొంతుక డెస్క్



తన తల్లిదండ్రుల కోర్కెను గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ నెరవేర్చారు. తమ కుమారుడు పీహెచ్‌డీ పట్టా అందుకోవాలని ఆ తల్లిదండ్రులు ఎంతగానో ఆశించారు. వారు కోరుకున్నట్టుగానే కొడుకు దాన్ని సాధించి తీసుకొచ్చాడు. దీంతో ఆ తల్లిదండ్రులు ఎంతగానో మురిసిపోయారు. ఈ మేరకు ఇన్స్టాగామ్లో ఫొటోను గూగుల్ సీఈవో పంచుకున్నారు.గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఇటీవల శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన ఒక కార్యక్రమంలో ఐఐటీ ఖరగ్పూర్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. డాక్టర్ ఆఫ్ సైన్స్ లభించగా, అతని భార్య అంజలి పిచాయ్ కెమికల్ ఇంజనీరింగ్లో పూర్వ విద్యార్థిగా అవార్డును అందుకున్నారు. క్యాంపస్లో క్లాస్మేట్గా ఉన్న అంజలిని పిచాయ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.పిచాయ్.. పీహెచ్‌డీ చేయాలని అతని తల్లిదండ్రులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. మొత్తానికి ఇన్నాళ్లకు ఆ కల నెరవేరింది. ఈ స్థితికి చేరుకోవడానికి సహాయం చేసిన ఇన్స్టిట్యూట్కు సుందర్ పిచాయ్ కృతజ్ఞతలు తెలిపారు. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన కార్యక్రమానికి ఐఐటీ ఖరగ్పూర్ డైరెక్టర్ వీకే తివారితో పాటు సుందర్ పిచాయ్ తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ లో ముఖ్యమంత్రి

మనసాక్షి గొంతుక న్యూస్ డెస్క్



అధికారంలోకి వచ్చి ఏడాది తిరక్కముందే దాదాపు 60 వేల ఉద్యోగాల నియామకాలు జరపడం ద్వారా యువత పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకుంటున్నామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తొలి 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలను అందించామని, ఆ తర్వాత డీఎస్సీ, గ్రూప్ 1, 2, 3, లాంటి వివిధ శాఖల్లో ఖాళీలైన మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం గుర్తుచేశారు. చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ ద్వారా ఏటా నిర్దిష్టమైన గడువులోపు ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువకుల్లో విశ్వాసం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ముఖ్యమంత్రి వివరించారు.తెలంగాణ ఫైర్ సర్వీసెస్ %-% సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌ను ముఖ్యమంత్రి సమీక్షించి వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి, గతంలో 30 వేలు మంది నియామక పత్రాలు అందుకున్న వారిలో 483 ఫైర్‌మెన్‌లు, 155 డ్రైవర్ ఆపరేటర్స్‌కు కూడా ఉండటం, వారిప్పుడు కఠిన శిక్షణ కూడా పూర్తి చేసుకోవడంపట్ల ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. ఏ ప్రమాదాలు జరిగినా ప్రాణాలకు తెగించి సామాజిక బాధ్యతగా ఉద్యోగంలో చేరడానికి ముందు కొచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వం మిమ్మల్ని అభినందిస్తుందని చెప్పారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారిచ్చే సూచనలు అమలు చేయడానికి, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపించాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. సహేతుకమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఎవరూ నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, శ్రీ ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్, హోంశాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి ఎయిర్పోర్ట్ కు శ్రీవేంకటేశ్వర ఎయిర్పోర్ట్ గా మార్పు..

### ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

మనసాక్షి గొంతుక న్యూస్ డెస్క్




ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి ఎయిర్పోర్ట్ పేరును శ్రీ వేంకటేశ్వర ఎయిర్పోర్ట్గా మార్చాలని ఏపీ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని లోక్సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా పౌరవిమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని మరో రెండు ఎయిర్పోర్ట్ పేర్ల మార్పునూ ప్రతిపాదించింది. 10 రాష్ట్రాలు 22 ఎయిర్పోర్టుల పేర్ల మార్పు కోసం ప్రతిపాదనలు పంపాయని మంత్రి వెల్లడిం చారు. దర్భంగా ఎయిర్పోర్ట్ను విద్యాపతి ఎయిర్పోర్ట్ గా మార్చాలని బిహార్ కోరింది. ఉత్తరప్రదేశ్, హరియాణా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, పంజాబ్, మహారాష్ట్రలూ ఈ జాబితాలో ఉన్నాయి.

## బీఆర్ఎస్ ను ప్రజలు చెండాడారు

### మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

భవిష్యత్తులో బడ్జెట్ ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు" అంటూ కేసీఆర్ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.



## పేదింటి పిల్లల చదువులకు ప్రజాప్రభుత్వం చేయూత

మన సాక్షి గొంతుక డెస్క్



చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, కూలీ పనులు చేసే తల్లి అండతో, సోషల్ వేల్ఫేర్ విద్యా సంస్థల్లో చేరి, చదువుల్లో రాణించి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించిన సిద్దిపేట జిల్లా బిడ్డ ఆర్యన్ రోషన్ కు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ కోహెడలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివాడు. పదవ తరగతిలో 10/10 జీపీ, ఇంటర్ లో 93.69 మార్కులు తెచ్చుకొని, జేఈఈ ర్యాంకు ద్వారా తిరుపతి ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆర్యన్ రోషన్ గురించి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం నాడు ఆ విద్యార్థిని కలెక్టరేట్ కార్యాలయానికి పిలిపించారు. ఐఐటీ తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో సీటు పొందిన ఆర్యన్ రోషన్ కు సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.36,750 చెక్కును అందజేశారు. అలాగే చదవు అవసరాల నిమిత్తం రూ. 40,500 విలువైన ల్యాప్ టాప్ ను కూడా కొనిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, ఐఐటీలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థి ఆర్యన్ రోషన్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ గారు, ఇతర అధికారులు కూడా ఉన్నారు.

## చిక్కుకుపోయిన 50మంది యాత్రికులు

మన సాక్షి గొంతుక డెస్క్

భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడుతుండడంతో 50మంది యాత్రికులు చిక్కుకుపోయిన ఘటన ఉత్తరాఖండ్లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడడంతో మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక చెక్క వంతెన కొట్టుకుపోయింది. ఈనేపథ్యంలో గురువారం యాత్ర నిలిపివేశారు. దీంతో దాదాపు 50 మంది యాత్రికులు, స్థానికులు 11,473 అడుగుల ఎత్తులో ఉన్న మద్మహేశ్వర ఆలయం సమీపంలో చిక్కుకుపోయారు.



# బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడిని పరామర్శించిన

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి

కాప్రా

రామాంతపూర్ డివిజన్ భరత్ నగర కు చెందిన స్వరూప కుమారుడు సందీప్ బ్రెయిన్ స్ట్రోక్ ఆపరేషన్ అయింది ,విషయం తెలిసిన వెంటనే గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి గారు సందీప్ ను పరామర్శించి అరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ,తదనంతరం సిఎం సహాయనిధి చేపిస్తామని ఆలాగే మెడికల్ కి సంబంధించిన ఖర్చులను తామే భరిస్తామని తెలిపారు ...ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు ,రాజు యాదవ్ ,తదితరులు పాల్గోన్నారు ....

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

## ఓ బి సి జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట గత ప్రభుత్వం బీసీలను విస్మరించింది కాని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసింది అని ఓ బి సి జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లోరాష్ట్రంలో సగభాగం ఉన్న బీసీలను గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కానీ బీసీలపై చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి 9200 కోట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా తెలంగాణ ఏర్పడ్డాక బీసీలకు అత్యధిక బడ్జెట్ ప్రకటించినటువంటి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది ఇందుకు గల కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై చూపిస్తున్న ప్రేమ అభిమానాలు, ముందు ముందు కూడా బీసీ కులాలను అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# ఎయిర్ పోర్ట్ కాలనీలో ఘనంగా పోచమ్మ మైసమ్మ తల్లి భోనాల కార్యక్రమం లో పాల్గొన్నా-

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ అంటురోగాలు వ్యాపించకుండా రక్షించాలి



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

అమ్మవారి ఆశీస్సులు అందిస్తూ ప్రజలందరికీ ఎలాంటి అంటురోగాలు వ్యాపించకుండా రక్షించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచించారు.గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని హుడా కాలనీలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య,జల్పల్లి నరేందర్,గడ్డం శేఖర్ యాదవ్,బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ లు విచ్చేసి అమ్మవారి ఘటాలకు,గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరికీ ఆషాడ మాసం బోనాల శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సకాలంలో కురవాలని,రైతాంగం,శంషాబాద్ మండలం,మున్సిపాల్టీ ప్రజలంతా సంతోషంగా ఉండాలని అమ్మవారిని వెడుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల శివకుమార్ ముదిరాజ్,భోలేనాథ్ శేఖర్ గౌడ్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి,కౌన్సిలర్ భారతమ్మ,హుడా కాలనీ అధ్యక్షులు కుమ్మరి రాజు (బాల్ రాజ్),వైస్ ప్రసిడెంట్ సయ్యద్ బాబా,జనరల్ సెక్రెటరీ భాస్కర్,జయింట్ సెక్రెటరీ సాయి ముదిరాజ్,ట్రెజరర్ శ్రీనివాస్,సెక్రటరీ శివరాజ్,సెక్రటరీ ఎండి సలీం,బుల్లెట్ రాజు గౌడ్,చలివేంద్ర శ్రీనివాస్ రెడ్డి, రాములు ముదిరాజ్ భాస్కర్ రెడ్డి,రెడ్డి,సత్యనారాయణ,ఎండి అజీమ్,భరత్,నాగరాజు,ప్రమోద్,శ్యామ్,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్లో మొండి చెయ్యి

## షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశపెట్టిన 2,91,159 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని,బడ్జెట్ ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని,నిధులు కేటాయించక పోవడన్ని నిరసిస్తూ షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట దివ్యంగుల ఆద్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జెఎస్పి పార్టీ నాయకులు మర్ల ఆంజనేయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. 6 గ్యారంటీ లలో 6000 పింఛన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి అందలం ఎక్కాక దాని పెన్షన్ల పెంపు ఊసు ఎత్తడమే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 137 అంశాలను అసెంబ్లీలో మాట్లాడారు. ఎక్కడ కూడా వికలాంగుల సంక్షేమం కోసం ప్రస్తావించలేదు. 12.02శాతం ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఎటువంటిదో అర్థం అవుతుంది. పంచాయతీ రాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖకు 29816 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులతో ఆసరా పెన్షన్స్ పెంపు ఎట్లా సాధ్యం.వికలాంగుల పెన్షన్ 6000లకు, ఇతర పెన్షన్ 4000 లకు పెంచేందుకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. వికలాంగుల రుణాలు, సహాయ పరికరాలు, స్కాలర్ షిప్స్ వంటి వాటికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అభయ హస్తం 6 హామీలలో చేయూతకు నిధులు ఎందుకు కేటాయించలేదు. ఆదాయాన్ని తగ్గించుకునేందుకు సంస్కరణలు అమలు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పడం అంటే సంక్షేమ పథకాలను రద్దు చేయాలనే కుట్ర దాగి ఉంది. ప్రజా పంపిణి వ్యవస్థకు 3836 కోట్లు కేటాయించారు.దీనితో వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వడం ఆచరణలో సాధ్యం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వైఖరి మార్చుకొని పునరాలోచన చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురు శేఖర్ గౌడ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళ నాయకులు అబ్బే సంతోష, కుసుమ, మనీలా, మల్లేష్, నర్సింలు, బాలరాజ్, ఆంజనేయులు, ఎండి మస్కుద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ డీసీసీ జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్న పేట మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ బచన్నపేట కాంగ్రెస్ నాయకులుదగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మరియు మండల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడటం లేదు.పునర్విభజన చట్టం ప్రస్తావిస్తూ ఆంధ్రకి నిధులు కేటాయించింది కానీ తెలంగాణకు ఏ విషయంలోను నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదు.తెలంగాణపై మోడీ కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తు నిరసన వ్యక్తం చేశాం.నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బడ్జెట్ ని ప్రశంచించాల్సి పోయి విమర్శించడం సిగ్గు చేటు, వారి దిగజారుడుతనం అని అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని అభినందించాలి, అలాగే చెప్పినట్టు అమలు చేస్తున్న హామీలు చూసి కూడా విమర్శించడం సరి కాదని అన్నారు. బీజేపీ వారు భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి, లేకుంటే పరిస్థుతులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ ఈకార్యక్రమంలో , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాసపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, పిన్నింటి నారాయణరెడ్డి,అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్ ,కోడూరి మహాత్మ చారి, అల్వాల రమేష్, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్ ,ఎద్దు హరీష్, నల్ల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, సిరిపాటి రామదాస్ ,యువ నాయకులు చింతల కర్ణాకర్, గంగరబోయిన మహేందర్, గంగరబోయిన ఐలయ్య, హరికృష్ణ, జంగిటి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ కానిస్టేబుల్ కు వీడ్కోలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,ఫ్రెండ్లీ హెడ్ కానిస్టేబుల్ రాజన్న బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ నుండి కొడకండ్ల పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ అయినందున పలు పార్టీల నాయకులు ఆధ్వర్యంలో వారికి శాలువతో సన్మానించి, కేక్ కట్ చేయించి వారికి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ కానిస్టేబుల్ గా పేరుపొందిన రాజు ప్రతి ఒక్కరితో మంచిగా మాట్లాడుతూ, అందరితో కలిసి మెలిసి ఉండే రాజన్న ఇక్కడ నుంచి ట్రాన్స్ఫర్ అవ్వడం బాధాకరమైన విషయం అని వారు ఎక్కడ డ్యూటీ చేసిన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని వారు కోరారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, జిల్లా సందీప్ ,టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, అల్వాల రమేష్,నీల రమేష్, జంగిటి సిద్ధులు, అనిల్ ,వడ్డేపల్లి యాకం, సందెల రాములు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు ప్రభుత్వం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.




సీడ్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకేటి అన్వేష్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, ప్రెస్ మీట్ నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పై సమన్యాయం జరిగిందని అన్ని వర్గాల కార్మిక కర్షక రైతు కుటుంబాలకు పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ కార్యక్రమం రెండు లక్షలు చేయడం దానికోసం రెండు కోట్ల 91 లక్ష 159 కోట్లతో రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అతి పెద్ద భారీ బడ్జెట్ తో రైతులను భారత దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా రెండు లక్షల ఏకకాల రుణమాఫీ చేయడం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు బడ్జెట్ పెట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. విద్య వైద్యం వ్యవసాయ రంగం నీటిపారుదల ప్రాజెక్టులు ఎస్సీ ఎస్టీ రంగాలకు గౌరవ ప్రాధాన్య ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాసు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేష్ కన్నా, బచ్చన్నపేట బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి , ఏఎంసీ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య ,గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్ ,ఆల్వాల రమేష్, పుట్ట నరసింహులు ,బీసీ సెల్ జిల్లా చైర్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస ,చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు కనకయ్య గౌడ్, వేముల వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కంట్రోల్ కరుణాకర్ ,ఎద్దు హరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తలా తోక లేని తెలంగాణ బడ్జెట్ ఫైల్
# నాతి బిక్షపతి గౌడ్

జులై 26 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన విధానం చూస్తుంటే ఈ బడ్జెట్ అంకెల గారిడీ గానే ఉంది తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు,ఏ ఒక్క రంగానికి కానీ వర్గానికి గాని ఉపయోగ పడని బడ్జెట్ పెడితే ఎందుకు అని ప్రభుత్వాన్ని సూటిగా పత్రిక ముఖంగా ప్రశ్నిస్తున్నాను,ఆరు గ్యారెంటీల అమలుకు నిధుల కేటాయింపు లేదు బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తది దాని సంబంధించిన లెక్క పత్రం లేదు రైతు బంధు కొనసాగిస్తారా లేక బంద్ చేస్తారా తెలియదు,రైతు భరోస రైతు బోనస్ గ్యాస్ సబ్సిడీలు కొత్త రేషన్ కార్డులు మహాలక్ష్మి ప్రభుత్వ ఉద్యోగాలు వీటిమీద కూడా ఖచ్చితమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు,కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా రానిదే రాష్ట్ర పాలన నడుస్తుందా అని ఎద్దేవా చేశారు, కేంద్రం నిధులు వాడుకుంటు కేంద్ర ప్రభుత్వాన్ని బాదానం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు, అడ్డగోలుగా ఉచితాలు ప్రకటించి సామాన్యుడు నెత్తిలో మోయలేని బరువు పెడుతున్న ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు,

# నర్సరీని పరిశీలించిన కలెక్టర్

జులై 26 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు(ఏం)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని ఆకస్మిత తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కె హనుమంతు జెండగే సమయానికి డాక్టర్లు నర్సులు అందుబాటులో ఉండి సరైన చికిత్సలు అందిస్తూ మందులు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు,అనంతరం కప్రాయిపల్లి నర్సరీని పరిశీలించారు నర్సరీలో ఉన్న మొక్కలను ఎల్లప్పుడూ జాగ్రత్త వహిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఎండిఓ నిరంజన్ వలి,డిటీ సయ్యద్ సఫియోద్దీన్,ఏపీఓ రమేష్,టిఎ యాదిరెడ్డి,ఎఫ్ఎ నర్మదా,పంచాయతీ సెక్రెటరీ సాఏష్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీ ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల వేదికగా జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన ట్రైబల్ డిక్లరేషన్ ను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రాంకోటి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల వేదికగా జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన ట్రైబల్ డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. అలాగే జనాభా దామాషా ప్రాతిపదికన ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో విద్యా మరియు ఇతర సంస్థలలో 12 శాతం రిజర్వేషన్లతో పాటు పోడు భూముల సమస్య వంటి అనేక అంశాలను రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలలకే అమలు చేస్తానని ఇప్పటివరకు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ ఎస్టి మోర్చా ధరావత్ శీను నాయక్, జిల్లా ఇంచార్జ్ భూక్య నరేష్ ,కిషన్ నాయక్,చందర్ నాయక్,గుగులోతు లక్ష్మణ్ నాయక్,పరమేష్ నాయక్ ధరావత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నేత పుట్టినరోజు వేడుకలు..

## షామీర్పేట్ హనుమంతరావు 41వ పుట్టినరోజు..

మన సాక్షి గొంతుక/ దుండిగల్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..



దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడి వేడుకలు ఘనంగా జరిగాయి.. షామీర్పేట్ లక్ష్మి మల్లయ్య జన్మించిన ఏడో సంతానమైన షామీర్పేట్ హనుమంతరావుకు ఒక అన్న, ఐదుగురు అక్కలు, ఇద్దరు చెల్లెలు, కొడుకు లోకేశ్వరరావు,కూతురు మానస... తెలంగాణ రాష్ట్ర సాధనకై కేసీఆర్ పెట్టిన టిఆర్ఎస్ పార్టీలో కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ శంబిపూర్ రాజుతో కలిసి టిఆర్ఎస్ పార్టీ మల్లంపేట్ విలేజ్ ప్రెసిడెంట్ గా తెలంగాణ పోరాటంలో తనదైన శైలిలో హనుమంతరావు ఒక సైనికుడి వలె పోరాటంలో పాలుపంచుకున్నాడు. పార్టీ పెద్దలు చెప్పినట్టుగా నడుచుకుంటూ ఎందరో ప్రశంసలు పొందాడు ఇతర పార్టీ వాళ్లు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన పార్టీ మారకుండా శంబిపూర్ రాజుకి కుడి భుజంలా తన వెంటే ఉండిపార్టీకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాడు. 2014 ఆ సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టాడు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల్లో ప్రతినిత్యం ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ కష్టం వచ్చింది అంటే నేనున్నానని పలికే షామీర్పేట్ హనుమంతరావు. మల్లంపేట్ గ్రామం ఇన్నర్ రింగ్రోడ్ లో ఉండడం



గ్రామపంచాయతీ కాస్త మున్సిపాలిటీగా ఏర్పడింది. 2021 వ సంవత్సరంలో22వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం వచ్చింది. జనరల్ లేడీ క్యాటగిరి కావడంతో పార్టీ పెద్దలు మరియు ప్రజల అభిప్రాయం మేరకు తన భార్య అయిన షామీర్పేట్ సంధ్య ను ఎన్నికల బరిలో దింపాడు. శామీర్పేట్ హనుమంతరావు వార్డు మెంబర్ గా ఉన్న హయాంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకొని షామీర్పేట్ సంధ్యను అధిక మెజార్టీతో గెలిపించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుడికి ఎప్పుడు ప్రజల్లో గుర్తింపు ఉంటుంది అని మళ్లీ రుజువు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ తన అభిమానులు కొండ శ్రీకాంత్, నవీన్, మాదాస్ అజయ్,అరుణ్, చిటుకుల విజయ్, గ్రామ ప్రజలు మరియు ప్రజా గొంతుక రిపోర్టర్ పెళ్లిమెల్లి సురేష్ మా దినపత్రిక తరపున ప్రత్యేక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.



# ప్రాథమిక వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలి

జులై 26 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు(ఎం)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ కి వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు హన్మంతు కె జెండగే ని కలిసి మండల ప్రజలకు ప్రధానంగా ఆరోగ్య సేవలు అందించే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మరియు మౌలిక వసతులు కల్పించాలి అని కోరుతూ వినతి పత్రం అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

# ఉద్యోగులకు బదిలీలు సహజం

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు.

## మాజీ సర్పంచ్ కోనేటి స్వామి .

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం .



జనగామ జిల్లా బచ్చన్నపేట ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో తమ విధులు నిర్వహించినప్పుడే లభిస్తుందని వి.ఎస్.ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి కట్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ లు అన్నారు. ప్రాథమిక పాఠశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాస్యం వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా పనిచేస్తూ పిల్లల మరియు గ్రామస్తులు అభిమానం పొందడం అభినందనీయమన్నారు అది తక్కువ కాలంలో అందరితో కలిసి మెలిసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులపై విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు అంగన్వాడి టీచర్ హాజీరా, కొమురమ్మ లక్ష్మి, కోనేటి రాములు, యాదగిరి ,శ్రీకాంత్, హరి,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు అందజేత.

**మన సాక్షి గొంతుక న్యూస్/సుల్తానాబాద్**




తమ ప్రథమ కుమారుడు మాదర బోయిన శశి జ్ఞాపా కార్థం పధవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి నగదు తో పాటూ మెమెంటో లు అందించిన కుటుంబసభ్యులు.

సుల్తానాబాద్ జెడ్పీహెచ్ఎస్ బాలూరు పాటశాలలో గత సంవత్సరం పదోతరగతిలో అత్యుత్తమ మార్కులు 9.3 గ్రేడ్ సాదించిన సిహెచ్ అంజన్న,

8.3 గ్రేడ్ సాయిగణేష్ ,బి హరిణి, బి అక్షిత , ఎమ్ నవ్య లకు 10 వేల నగధు తో పాటూ జ్ఞాపికలను కుటుంబ సభ్యులు మాదరబోయిన రాజేంద్ర ప్రసాద్ సరోజనీదేవి కుమారులు సునీల్,కిషోర్ అందజేశారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద మాట్లాడుతు ,గత రెండెల్లుగా అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులని ప్రోత్సహిస్తున్నారని,తమ పూర్వ విద్యార్థులని చూస్తుంటే తనకు చాలా గర్వంగా ఉందని, ప్రదాన ఉపాధ్యాయురాలు శారద ఆనందం వ్యక్తం చేశారు.ఇధే స్కుల్ లో చదివి జూనియర్ లెక్చరర్ గా జాబ్ పొందిన కుర్నా శ్రీదర్ ని స్కూలు హెచ్ ఎం , ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు జి అంజయ్య .. గంగాదర్ , ప్రభాకర్ రెడ్డి , రఫీక్ . .,సుజాత , సరిత , శ్రీవాణి , అరుణ ,మరియు పూర్వ విద్యార్థులు ..పోలాస ప్రదీప్. కుర్న శ్రీదర్ , లెక్కల సంతోష్ , పడాల రాజ్ కుమార్ ,తధితరులు పాల్గొన్నారు..

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్

మనసాక్షి గొంతుక /మొయినాబాద్ రూరల్

చిల్కూర్ బాలాజీ దేవాలయం దగ్గర గత కొన్ని రోజులుగా గుర్రాల శాల గా ఉన్న అ స్థలాన్ని అది మజీద్ అని ఆరోపిస్తున్న ఒక వర్గం తో వివాదంగా మారింది . ఈ విషయాన్నీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి దేవాలయాలను పరిరక్షించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి రావి నూతల శశిధర్ రామరాజు విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రంగనాథ్ నందకిషోర్ మండల కన్వీనర్ రమేష్ చారి భజరంగ్ దళ్ యు అశోక్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు

